

జయంతి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః

# జయంతి

సంపుటి : 7 సంచిక : 3 విద్య - సాహిత్య - సాంస్కృతిక త్రైమాసిక పత్రిక ఏప్రిల్ - జూన్ 2010 రూ. 50/-



Vol. 7 - No. 3

# Jayanthi - Bilingual

Telugu & English

Educational, Literary, Cultural Quarterly Journal

April - June 2010

త్రైమాసిక సాహిత్య సాంస్కృతిక వైజ్ఞానిక పత్రిక

**జయంతి**

సంపుటి 7 సంచిక 3

ఏప్రిల్ - జూన్ 2010

**సంపాదక సలహా మండలి**

శ్రీ పొత్తూరి వెంకటేశ్వర రావు (అధ్యక్షులు)

**సభ్యులు**

ఆచార్య ఐ.వి. చలపతిరావు

ఆచార్య జె. రాఘవేంద్రరావు

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు

డా॥ జి. లక్ష్మణరావు

శ్రీమతి సుజాత గోపాల్

**జయంతి**

విడి సంచిక వెల రూ. 50/- $ 5

విశాలాంధ్ర బుక్ హౌస్‌తో సహా అన్ని

ముఖ్యమైన బుక్ హౌస్‌లలో లభించును

**ముద్రణ:**

శ్రీ ఉదయ్ ప్రింటర్స్

విఠల్‌వాడి, నారాయణగూడ

**గౌరవ సంపాదకులు**

శ్రీ జువ్వాడి గౌతమరావు

**సంపాదకుడు**

డా॥ కొండల రావు వెల్చాల

**కార్య నిర్వాహక సంపాదకుడు**

డా॥ పి. సుధాకర్ రావు

**సంయుక్త సంపాదకుడు**

ఆచార్య కోవెల సంపత్కుమారాచార్య

*ప్రచురణ:*

**సిస్టర్ నివేదిత ఫౌండేషన్ వారి**

**విశ్వనాథ సాహిత్య పీఠం**

11-4-654/3, రెడ్‌హిల్స్, లక్డీకాపూల్,

హైదరాబాద్ - 500 004.

ఫోన్: 23396358, 23305134

website: www.ejayanthi.com

# జయంతి

త్రైమాసిక సాహిత్య సాంస్కృతిక వైజ్ఞానిక పత్రిక

**చందా వివరాలు:**

| | | | |
|---|---|---|---|
| పోషక సభ్యత్వం<br>(దాతలు మరియు ఫిలాంత్రపిస్ట్స్) | రూ. 10,000/- | $ 1000 | £ 700 |
| శాశ్వత సభ్యత్వం<br>(విద్యా సంస్థలు మరియు వ్యక్తులు 12 సం॥లు) | రూ. 2,000/- | $ 200 | £ 150 |
| శాశ్వత సభ్యత్వం<br>(వ్యాపార మరియు వాణిజ్య సంస్థలు 12 సం॥లు) | రూ. 5,000/- | $ 500 | £ 350 |
| మూడేళ్ళ చందా<br>(విద్యా సంస్థలకు మాత్రమే) | రూ. 500/- | $ 50 | £ 40 |
| సంవత్సర చందా | రూ. 200/- | $ 20 | £ 12 |
| విడిప్రతి | రూ. 50/- | $ 5 | |

# కళయే జీవంగా జీవిస్తోన్న ఆదర్శజీవి 'ఆనంద శంకర్ జయంత్'

**ముఖచిత్రంలోని** నృత్యకి పేరు **ఆనంద శంకర్ జయంత్.** ఆమెను చూస్తే ఆమె ఒక క్యాన్సర్ పేషంటని ఎవరైనా ఊహించగలరా? కాని, నిజంగానే ఆమె క్యాన్సర్ పేషెంటే. అయినా, ఎంతో సాహసి, సృజనశీలి, ఉత్తమోత్తమ నాట్యకళాకారిణి. జీవితాన్ని కేవలం జీవించడానికి మాత్రమే పరిమితంచేయక, గృహిణిగా, ఉన్నతోద్యోగినిగా, ప్రతిభావంతురాలైన కళాకారిణిగా, అన్ని పాత్రలనూ సజీవంగా పోషిస్తూ, అన్నిటిలోనూ సగౌరవంగా, సజీవంగా జీవిస్తోన్న సాంస్కృతిక సాధ్వి.

నాలుగేళ్ళకే తన కూతురు నాట్యంలో నాణ్యత సంపాదించగలదని పసికట్టిన ఆమె తల్లి ఆమెను ఏడేళ్ళప్పుడే చెన్నైలోని సుప్రసిద్ధ 'కళాక్షేత్ర'లో నాట్యకళ చూడడానికి తీసికెళ్ళింది. పదకొండేళ్ళనుండి పదిహేడేళ్ళవరకు ఆనంద శంకర్ జయంత్ అచట నాట్యం నేర్చుకుంది. అప్పటినుండి ఇప్పటి వరకు ఆమె నాట్యం చేస్తూ ఇతరులకు నాట్యం (శాస్త్రం) నేర్పుతూనే ఉంది. ఎన్నో అత్యున్నత దేశస్థాయి నాట్య ప్రదర్శనల్లో పాల్గొని అనేకానేక ప్రశంసలు, ప్రతిభా పురస్కారాలు అందుకొంది. అత్యున్నత పురస్కారమైన కేంద్రీయ సంగీత నాట్య అకాడమీ అవార్డును కూడా ఆర్జించింది.

నాట్య శిక్షణ పొందుతూనే అడపా దడపా విశ్వవిద్యాలయాల పరీక్షలు కూడా రాస్తూ స్నాతకోత్తరస్థాయి పట్టా (ఎం.ఏ.) కూడా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పుచ్చుకుంది. అంతేకాదు, కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఉద్యోగ పోటీ పరీక్ష రాసి ఆల్ ఇండియా రైల్వే సర్వీస్ లో నెగ్గింది. అసలు సిసలైన హైదరాబాద్ నివాసి.

ఆమె విశ్వవిద్యాలయాల చదువులు చదివినా, భరత నాట్య శిక్షణ పొందినా, రైల్వే ఉన్నతోద్యోగిగా పని చేసినా, గృహిణిగా గృహకృత్యాలు చేబట్టినా అన్నీ ఎంతో దీక్షాదక్షతతో, అందంగా, ఆనందంగా నిర్వహించే నిర్వాహకురాలు. ప్రస్తుతం ఆమె ఉద్యోగం చేస్తూనే **'శంకరానంద కళాక్షేత్రం'** అను ఒక నాట్య శిక్షణాలయాన్ని నడుపుతూ ఎంతో మందిని భరతనాట్యంలో సుశిక్షితులను చేస్తోంది.

"మన జీవిత సంక్షోభాల్లో కళను మించిన స్నేహితుడు మనకు మరొకరుండరు." "నన్ను నా నాట్యకళయే క్యాన్సర్ నుండి కాపాడింది. నన్ను దాని గురించి ఆలోచించకుండా చేసింది. కళ నాకు కేవలం కళ కాదు. ఆధ్యాత్మికత వైపు తీసికెళ్ళే ఒక వెల, ఒక కల" అంటుంది ఆమె.

ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడమీని ప్రభుత్వం పునర్నిర్మించాలని ఆమెకు ఎంతో ఉంది. చెన్నైలోని 'కళాక్షేత్రం' లాంటిది హైదరాబాద్‌లో కూడా ఒకటి స్థాపించాలని కూడా. ఒకటి పునర్నిర్మాణం చేయించగలిగితే, ఇంకొకటి స్థాపించగలిగితే ఈ ప్రాంతపు యువత సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది, సర్వత్రా వికాసవంతమవుతుందని ఆమె ఆకాంక్ష, ఆమె దృఢ విశ్వాసం.

కళలన్నింటికీ వాటి వాటి బాంధవ్యాలుంటాయి, ఆ బాంధవ్యాలు ఎలాంటివో తెలియజేయడానికి కళాకారులు పూనుకోవాలి, కళల సమన్వయతల గురించి కృషి చేయాలి అని ఆమె భావిస్తుంది. మనం మన సాంస్కృతిక సాంప్రదాయాన్ని, కళా పరంపరను పోడగొట్టుకోగూడదు. అది మనకు మన పూర్వీకులనుండి అబ్బిన స్థిరాస్తి. దానిని డాక్యుమెంటేషన్ ద్వారా భావితరానికి అందించాలి. మన పూర్వ కళలను ఎంతో కొంత ఆధునీకరించి బ్రతికించాలి. వాటి ఆధ్యాత్మిక, మానసిక, జీవసూత్రాలను భారతీయులకు, మరీ విద్యార్థులకు, యువతీయువకులకు అర్థమయే భాషలో తెలుపాలి అంటుంది.

స్వతహాగా ఆమె ఎన్నోచోట్లకు వెళ్ళి నాట్య కళను ఎన్నో రూపాలుగా, విధాలుగా ప్రదర్శిస్తుంది. తాను క్యాన్సర్ పేషెంటునని ఎప్పుడూ చింతించదు, ఎవరికీ చెప్పుకోదు. చూడడానికి, వినడానికి మామూలు మనిషిగా మురిపాలొలక బోస్తూ ముచ్చటగా ఉంటుంది. తన ముద్దు కుక్క 'జస్టిన్'ను ముద్దాడుతూ ముచ్చటిస్తుంది. ఎప్పటికీ కళకళలాడుతూ కన్పించే కళాకారిణి, ఆదర్శజీవి. ఆత్మ విశ్వాసంతో, ఆత్మ గౌరవంతో ముందడుగు వేసే కళా తపస్వి.

హైదరాబాద్ నగరవాసులు చెప్పుకోదగిన సుప్రసిద్ధ కళాకారుల్లో ఒకరైన 'భారతీయత'కు ప్రతీకైన ఆనంద్ శంకర్ జయంత్‌కు "జయంతి" వైపున అనేకానేక శుభాకాంక్షలు, అభినందనలు.

**– డా॥ వెల్చాల కొండలరావు**

(ముఖచిత్రం 'హిందూ దినపత్రిక' సౌజన్యంతో)

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=756](http://kinige.com/kbook.php?id=756)**

* * *

**Read Jayanthi Magazines @**

**[http://kinige.com/kbrowse.php?via=author&id=163](http://kinige.com/kbrowse.php?via=author&id=163)**